# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

శనివారం | 21 డిసెంబరు, 2024 | పేజీలు : 5


## రూ.కోట్లు పలికే ఆ ప్రభుత్వ భూమిని రక్షించండి

### ప్రభుత్వానికి దేవేందర్ వినతి



**ప్రజాపక్షం / ఖైరతాబాద్** : నల్లగొండ జిల్లా చిట్యాల మండల పరిధి శివనేనిగూడెం సర్వే నం.34లోని 18 ఎకరాల 12 గుంటల కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ భూమిని కబ్జాదారుల నుంచి రక్షించాలని ఆ గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నేత దేవనక దేవేందర్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆ భూమిలో ఉన్న గుట్టలను ధ్వంసం చేసి ఇష్టానుసారంగా మట్టిని విక్రయిస్తున్న కబ్జాదారులకు వత్తాసు పలుకుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. శుక్రవారం హైదరాబాద్ బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్‌లో ఆయన మాట్లాడుతూ భూమి కబ్జా విషయమై ముందుగా జిల్లా కలెక్టర్‌కు, ఆర్‌డిఒ, రెవిన్యూ ప్రిన్సిపాల్ సెక్రట రీకి , స్థానిక ఎంఆర్‌ఒ కృష్ణయ్య, ఆర్‌ఐకు ఫిర్యాదు చేసినా పట్టించుకో లేదన్నారు. అధికారులంతా కబ్జాదారులతో కుమ్మక్కై కోట్లాది రూపాయల ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నారని ఆరోపించారు. గుట్టలను తొలగిస్తున్న క్రమంలో భూకబ్జాదారులు రైతులను తమ పొలాల్లోకి పోనివ్వకపోవడం తో చేతికొచ్చిన పంట పొలాలు ఎండిపోతున్నాయని, దీం తో వారు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి భూమిని పరిరక్షించాలని, కబ్జాదారులపై, స్థానిక ఎంఆర్‌ఒ, ఆర్‌ఐ సర్వేయర్‌లపై క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు.

# సంక్రాంతి నుంచి రైతు భరోసా

### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**ప్రజాపక్షం/ నల్లగొండ ప్రతినిధి** : సంక్రాంతి నుండి సాగు చేస్తున్న ప్రతి రైతుకు రైతు భరోసాను అమలు చేస్తామని రాష్ట్ర రోడ్లు ,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. అలాగే సంక్రాంతి నుండి కొత్త రేషన్ కార్డులు ,ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని, ఇందిరా స్వశక్తి మహిళ సంఘాలను బలోపేతం చేసేందుకు లక్ష కోట్ల రూపాయలను ఇచ్చి మహిళలను కోటీశ్వరులను చేస్తామని తెలిపారు.శుక్రవారం అయన నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఉదయాదీత్య భవన్లో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారెంటీలలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకు ఎల్పిజి కనెక్షన్, 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్తు ఇవ్వడం జరిగిందని, రెండు లక్షల మంది రైతులకు 21,000 కోట్ల రూపాయల రుణమాఫీ చేసి చరిత్ర సృష్టించడం జరిగిందని తెలిపారు. సంక్రాంతికి రైతు భరోసా కింద సాగులో ఉన్న ప్రతి రైతుకు రైతు భరోసా ఇస్తామని, ధరణి అక్రమాలను రూపుమాపి రైతుల కు న్యాయం చేసేందుకు భూమాతను తీసుకు వస్తున్నామని, జనవరి 2 నుండి భూభారతి పేరు పై భూదార్ కార్డులు ఇవ్వనున్నట్లు మంత్రి వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో విప్లవాత్మకమైన మార్పులను తీసుకొస్తున్నదని చెప్పారు. త్వరలోనే గ్రామాలలో విఆర్వో వ్యవస్థను తీసుకురానున్నామని ఆయన వెల్లడించారు. సంక్రాంతి నుండి కొత్త రేషన్ కార్డులు , రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా జిల్లా కట్టంగూరు మండలం, ఐటిపాములలో స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులు 50 మంది మహిళలకు 50 లక్షల రూపాయల విలువచేసే సోలార్ విద్యుత్ యూనిట్లను ఏర్పాటు చేసి నెలకు అదనంగా మూడు నుండి నాలుగు వేల రూపాయల ఆదాయం పొందేలా సోలార్ విద్యుత్ యూనిట్ ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఇలాంటి పథకం తెలంగాణలో ఎక్కడా లేదని, తెలంగాణలోని అన్ని జిల్లాలలో ఇలాంటి పథకాన్ని ప్రారంభించాలని రాష్ట్ర ముఖ్యమంత్రితో కోరడం జరిగిందని, దీనివల్ల మహిళలు కుటుంబానికి చేదోడు, వాదోడుగా ఉంటారని తెలిపారు. ఇటీవల బ్రాహ్మణ వెల్లేముల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కు సాగునీటిని విడుదల చేయడం జరిగిందని, దీనితో నల్గొండ చుట్టుపక్కల సశ్య శ్యామలమవుతుందని అన్నారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్‌పి శరత్చంద్ర పవర్, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

### ఎత్తిపోతల పథకం కాలువలకు మార్చిలోపు పూర్తికి నిధులు

ఉదయసముద్రం ఎత్తిపోతల పథకం కాలువలను మార్చిలోపు పూర్తిచేసి చెరువులన్నింటిని నీటితో నింపడం ద్వారా మొదటి దశలో 50,000 ఎకరాలకు సాగునీరు అందించాలని రాష్ట్ర రోడ్లు ,భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం అయన నల్లగొండ లోని తన క్యాంపు కార్యాలయంలో ఉదయ సముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ పై జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి ఇరిగేషన్ అధికారులతో సమీక్షించారు.కెనాల్ పనులకు సంబంధించిన భూసేకరణకు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం 37 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, మరో 35 కోట్ల రూపాయలు వారం రోజుల్లో విడుదల చేయనున్నదని, అందువల్ల ఇంజనీరింగ్ అధికారులు కాలువల నిర్మాణాన్ని మార్చిలోపు పూర్తి చేయాలని, వెంటనే అన్ని చెరువులను నీటితో నింపి 50,000 ఎకరాలకు సాగునీరు అందించాలని ఆదేశించారు. కాగా ఉదయ్ సముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నకిరేకల్, మునుగోడు,నల్లగొండ,తుంగతుర్తి నియోజకవర్గంలోని కొన్ని గ్రామాలకు పాగునీరు అందనున్న విషయం తెలిసిందే.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ, ఉదయ సముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ ఎస్ ఈ శ్రీనివాస్ రెడ్డి,అర్‌డిఓ అశోక్ రెడ్డి ఉన్నారు.

## 22న ఆర్యవైశ్య సంఘం జిల్లా నూతన కమిటీ పదవీ ప్రమాణ స్వీకారం

**ప్రజా పక్షం/నల్లగొండ టౌన్:** ఇటీవల నూతనంగా ఎన్నికైన నల్లగొండ జిల్లా ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ పదవీ ప్రమాణ స్వీకారం ఈనెల 22న ఆదివారం పట్టణంలోని బండారు గార్డెన్స్ లో నిర్వహించినట్లు నూతన అధ్యక్షుడు తేలు కుంట్ల చంద్రశేఖర్,మాజీ అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ పదవి ప్రమాణ స్వీకారోత్సవానికి రాష్ట్ర రోడ్లు,భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ,ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అమరావాది లక్ష్మీనారాయణ,శాసన మండలి సభ్యులు బొగ్గరం దయానంద్ .ఆర్యవైశ్య సంఘం కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత,పోలీస్ హౌసింగ్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్,ఆర్య వైశ్య సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఊరె లక్ష్మణ్ తో పాటు రాష్ట్ర జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొంటున్నట్లు తెలిపారు.

## ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే చర్యలు



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఆలగడప శివారులోని సర్వే నెం.833 లోగల ప్రభుత్వ భూమిని ఆయన పరిశీలించారు. ఈ భూమిని ఆక్రమించేందుకు కొందరు ప్రయత్నిస్తున్నట్లు తమకు సమాచారం రావడంతో పరిశీలించామని తెలిపారు. ఈ సర్వే నెంబర్‌లోని ఒక ఎకరం భూమిలో కేజీబీవీ నిర్మించగా, మరో ఎకరం భూమిని కళాశాల నిర్మాణానికి కేటాయించామన్నారు. ఈ భూమిని ఆక్రమించేందుకు ఎవరైనా ప్రయత్నిస్తే చర్యలు తప్పవన్నారు. ఆయన వెంట తహసీల్దార్ హరిబాబు, ఆర్ఐ సత్య నారాయణ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే చర్యలు తప్పవు



ప్రభుత్వ భూములను ఆక్రమించే వారిపై, ఆక్రమించిన వారిని సమర్థించే, మద్దతిచ్చే వారిపై ప్రస్తుత చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ హరిబాబు, సీఐ నాగార్జునలు హెచ్చరించారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పా టు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ మిర్యాలగూడ మండలం, పట్టణ శివారులోని ప్రభుత్వ భూములు సర్వే నెంబర్ 60, 61, 626ల లో గుర్తించామని బోర్డులను ఏర్పాటు చేశామని తెలిపారు. విధి నిర్వహణలో అడ్డు వస్తే 3నెలల జైలు శిక్ష, జరిమానా రూ.2500 కట్టాల్సి ఉంటుందన్నారు.

## లారీ ఢీకొని వ్యక్తి మృతి



**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్:** పట్టణంలోని గడియారం సెంటర్లో రోడ్డు ప్రమాదం సంభవించి ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది.లారీ డ్రైవర్ మద్యం మత్తులో టివిఎస్ ఎక్సెల్ ద్విచక్ర వాహనంపై వస్తున్న ఇద్దరిపై వారిపై లారీ దూసుకెల్లడంతో వీటి కాలనీకి చెందిన గణేష్ అనే యువకుడు అక్కడికక్కడే మృతిచెందగా పక్కనే ఉన్న మహిళా సురక్షితంగా బయటపడింది.తమ కండ్ల ముందే తమ కుటుంబ సభ్యుడు హఠాత్తుగా మృతి చెందడంతో గుండెలు బాదుకుంటూ రోదన చేస్తున్నడంతో పలువురు కంటతడి పెట్టారు, అనంతరం ట్రాఫిక్ పోలీసులు లారీ డ్రైవర్ ను అదుపులోకి తీసుకొని రిమాండ్ పంపించారు.

# నల్లమట్టి, పలుగు రాయితో డబుల్ రోడ్డు పనులు

### బంగారుగడ్డ నుండి మల్లెపల్లి డబల్ రోడ్డు పరిస్థితి

### ఆర్‌అండ్‌బి అధికారుల పర్యవేక్షణ లేకుండానే పనులు

### పనుల్లో కాంట్రాక్టర్ ఇష్టారాజ్యం



**ప్రజాపక్షం/ నాంపల్లి** : ప్రభుత్వం కోట్ల రూపాయలను పెట్టి అభివృద్ధి పనులను చేస్తున్నప్పుడు ప్రభుత్వ అధికారులు వెంట ఉండి వాటిని పర్యవేక్షిస్తూ పనులు చేయాల్సి ఉంటుంది. కానీ నల్గొండ జిల్లాలో చండూరు మండలం బంగారు గడ్డ నుండి నాంపల్లి మండలం మీదుగా మల్లెపల్లి వరకు నిర్మిస్తున్న డబుల్ రోడ్డు పనుల్లో ఆర్ అండ్ బి అధికారుల పర్యవేక్షణ లేకుండా పనులు చేయడంతో కాంట్రాక్టర్ తమ ఇష్టం వచ్చినట్టుగా రోడ్డు నిర్మాణంలో నల్లమట్టిని, పలుగురాళ్ళను, చౌడుమట్టిని పోసి వేగవంతంగా పనులు చేస్తున్నామని చెప్పుకుంటున్నారు. ఇలా రోడ్డు నిర్మాణ పనులు కొనసాగితే ఆ రోడ్డు ఎంతో కాలం ఉండదని పలువురు అనేకసార్లు అధికారులకు విన్నవించుకున్న కూడా పట్టించుకునే నాధుడే లేడు. దీనిపై ఆర్ అండ్ బి కింది స్థాయి నుండి పై స్థాయి అధికారుల వరకు ఫిర్యాదు చేసిన ఎవరు పట్టించుకోవడంలేదని ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి పనుల్లో పూర్తిగా అధికారుల నిర్లక్ష్యం కనిపిస్తుందని దీనితో రోడ్డు నాణ్యత లోపించి ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చే అవకాశం ఉన్నది.

**రోడ్డు వేగవంతం పేరుతో నాణ్యతకు తిలోదకాలు**

గ్రామాల అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం నిధులను కేటాయించి రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతతో చేయమని చెబుతున్న కాంట్రాక్టర్ తో అధికారులు కుమ్మక్కై నాణ్యత లేని రోడ్డును నిర్మిస్తున్న ఏ ఒకరు స్పందించడం లేదు. సహజంగా రోడ్డు నిర్మాణంలో మొరం మట్టి లేదా ఎర్రమట్టిని కొనుగోలు చేసి పోయావాల్సి ఉంటుంది. కానీ ఇక్కడ జరిగే పనుల్లో మాత్రం చెరువుల్లో దొరికే నల్ల మట్టి ప్రభుత్వ భూముల్లో పెద్దపెద్ద పలుగురాళ్ళను తీసుకువచ్చి నిర్మిస్తూ వేగవంతంగా పనులు చేస్తున్నామని ప్రజాప్రతినిధులకు ఉన్నతాధికారులకు సమాచారం అందిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారుల పర్యవేక్షణలో రోడ్డు నిర్మాణ పనులు కొనసాగించి ఇప్పటికే నాణ్యత లోపంతో నిర్మించిన రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించి సరిచేయాలని పలువురు కోరుతున్నారు.



## కోదాడ కిట్స్ విద్యార్థినుల ఎంపిక

**ప్రజాపక్షం/కోదాడ:** కరాటే విభాగంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగిన సిఎం కప్ పోటీలలో అర్హత సాధించి రాష్ట్రస్థాయిలో జరిగే సిఎం కప్ పోటీలకు కోదాడలోని కిట్స్ కళాశాలకు చెందిన విద్యార్థినులు ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ శుక్రవారం తెలిపారు. ఎంపికైన విద్యార్థినులను కళాశాల డైరెక్టర్ సిహెచ్ నాగార్జునరావు, ప్రిన్సిపాల్ గాంధీ, వివిధ విభాగాధిపతులు, కరాటే శిక్షకురాలు మధవి అభినందించారు.

## దేవాలయంలో అన్నదానం



**ప్రజాపక్షం/కోదాడ:** కోదాడ పట్టణంలోని హుజూర్‌నగర్‌రోడ్డులో ఉన్న శ్రీ హరహర పుత్ర అయ్యప్పస్వామి దేవాలయంలో జరుగుతున్న అన్నదాన కార్యక్రమానికి ప్రతి రోజు దాతలు ముందుకు వచ్చి అన్నదానం చేయడం అభినందనీయమని బిజేపి రాష్ట్ర నాయకులు, దేవాలయ కమిటి ఉపాధ్యక్షులు బొలిశెట్టి కృష్ణయ్య అన్నారు. శుక్రవారం అయ్యప్పస్వామి దేవాలయంలో జరుగుతున్న అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. దాతలను ఘనంగా సన్మానించారు.

## ఘనంగా బేతెస్థ మందిర ప్రారంభం



**ప్రజాపక్షం/సూర్యాపేట:** సూర్యాపేట పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీలో సీతారంపురంలో బేతెస్థ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు, సూర్యాపేట జిల్లా ఫాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ ఆధ్వర్యంలో శుక్రవారం బేతెస్థ నూతన మందిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మందిరంలో సెమి క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో ఫాస్టర్లు యంఎస్ వినాయకరావు, బిషఫ్ సమర్పన్‌కుమార్, యేడిద జాన్సీరాణి, మీసా దేవసహయం, బత్తుల జోయేల్‌రాజ్, మాడుగుల సుందర్‌రావు, రాజేష్, జీడి సుందరన్న, యల్కా ప్రభాకర్ పాల్గొన్నారు.

## దుప్పట్లు పంపిణీ

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ప్రభుత్వం అందించిన దుప్పట్లు శుక్రవారం మండలంలోని కేజీబీవీ విద్యార్థినిలకు ఎంఈవో బాలునాయక్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చలికాలంలో విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఉపాధ్యాయులు సమ్మెలో ఉన్నందున డిజిటల్ క్లాసుల ద్వారా పాఠాలు వని చదువుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలసి భోజనం చేశారు.



# ప్రజల మనిషి నల్లమెట్ల భిక్షంయాదవ్



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం తపించిన ప్రజల మనిషి నల్లమెట్ల భిక్షంయాదవ్ అని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయనాయుడు, ఎస్సీ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మాడుగుల శ్రీనివాస్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండలంలోని పచ్చారుగడ్డ గ్రామానికి వారు చేరుకోని భిక్షంయాదవ్ మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. దొండవారిగూడెం గ్రామంతోపాటు చుట్టుపక్కల గ్రామాలోల భిక్షంయాదవ్ అందరి తలలో నాలుకగా మెలుగుతూ రైతు కూలీల సమస్యలపై ముఖ్యంగా లిఫ్ట్ ఇరిగేషన్ ఎంప్లాయిస్ సమస్యలపై, రైతు కూలీలు, కౌలు రైతుల కోసం, రైతాంగానికి ఇన్‌పుట్ సబ్సిడి కోసం జరిగిన అనేక పోరాటాల్లో ముందుండి పోరాడాన్నారు. గ్రామంలో కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణం కోసం, రైతాంగ ఉద్యమ నిర్మాణానికై, బీసీ హక్కుల సాధన కోసం తన జీవితాన్ని అర్పించారన్నారు. అలాంటి గొప్ప వ్యక్తి మన మధ్య లేకపోవడం అత్యంత బాధాకరమన్నారు. నివాళులర్పించిన వారిలో రైతు సంఘం నాయకులు బిల్లా కనకయ్య, వేములపల్లి మాజీ సర్పంచ్ జడ మల్లయ్య, బీసీ హక్కుల సాధన సమితి నాయకులు పసుపులేటి సోమయ్య, దళిత హక్కుల పోరాట సమితి నాయకుల వలపట్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారెడ్డి, పిలాయిపల్లి కాల్వలకు నిధుల మంజూరు పట్ల హర్షం



**ప్రజాపక్షం/ రామన్నపేట:** ధర్మారెడ్డి, పిలాయిపల్లి కాల్వలకు ఎమ్మెల్యే వేముల వీరేశం రూ.210.2కోట్ల నిధులు మంజూరు చేయించడంతో రైతులు దశాబ్ధపు చిరకాల కోరిక ప్రజాపాలన ప్రభుత్వంలో పూర్తికానుందని పీసీసీ మాజీ కార్యదర్శి గోదాసు పృధ్వీరాజ్ అన్నారు. గురువారం హైద్రాబాద్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఆయనను కలిసి ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులను రాజుగా చేయాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. రైతుల బాధలను గుర్తించి గతంలో రూ.350కోట్లను నేడు రూ.210కోట్లను మంజూరు చేయించిన ఎమ్మెల్యే వీరేశం గొప్ప వ్యక్తి అని అన్నారు. ఉమ్మడి జిల్లాలోని బీడు భూములు సస్యశ్యామలం కానున్నాయని అన్నారు. కాల్వల ఆధునీకరణ పనులు సంవత్సరకాలంలో పూర్తవుతాయని అన్నారు. సాగునీటికి కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుందన్నారు. మూసీ ఆధారిత కాల్వలకు నిధులు మంజూరు చేయడమే నిదర్శనమన్నారు. 50క్యూసెక్కుల నీటి ప్రవాహం ఉన్న కాల్వ ఆకృతిని 208 క్యూసెక్కుల నీరు ప్రవహించేలా కాల్వ ఆకృతిని పెంచనున్నారని తెలిపారు. మాజీ ఎంపీటీసీ ఎండి.రేహాన్ ఉన్నారు.

## స్వర్ణోత్సవాలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** పోచంపల్లి పట్టణ కేంద్రంలోని మార్కండేశ్వర స్వామి దేవాలయ అంతర్భాగమైన శ్రీ పాండురంగ స్వామి భజన మండలి జనవరి నెల 4,5,6వ తేదీలలో నిర్వహించనున్న స్వర్ణోత్సవాలలో ముఖ్య అతిథిగా పాల్గొనాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని భజన మండలి స్వర్ణోత్సవ నిర్వహణ కమిటీ శుక్రవారం ఆహ్వాన పత్రికను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశాంతతకు ఆనవాలైన ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొని భక్తి మార్గంలో నడిచి తరించే భాగ్యం కలిగినందుకు అదృష్టవంతులమని అన్నారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు భారత లవ కుమార్, మాజీ ఎంపీటీసీ సభ్యులు కొట్టం కరుణాకర్ రెడ్డి, మార్కండేశ్వర స్వామి దేవాలయ మాజీ ప్రధాన కార్యదర్శి భోగ స్వామి, భజన మండలి అధ్యక్షులు చక్రాల నరసింహ, ప్రధాన కార్యదర్శి పుప్పాల నాగేశ్వర్, మాజీ అధ్యక్షులు గుండు వెంకటేశం, ఉపాధ్యక్షులు భారత వెంకటేశం, కోశాధికారి కొంగరి పండరీనాథ్ ఉన్నారు.

## ఎంఎల్‌ఎ కుంభం చిత్రపటానికి పాలాభిషేకం



**ప్రజాపక్షం /భువనగిరి:** పునాది గాని కాలువకు 266 కోట్లు పిల్లాయిపల్లి ధర్మారెడ్డి కాలువలకు 210 కోట్లు మంజూరు చేసిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని హర్షిస్తూ నిధులు మంజూరుకి కృషి చేసిన రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రివర్యులు ఎన్.ఉత్తమ్‌కుమార్ రెడ్డి, నిధుల విడుదలకు తీవ్రంగా కృషి చేసిన భువనగిరి అభివృద్ధి ప్రదాత శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి చిత్రపటానిక పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కూర వెంకటేశ్ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఎండి అవెస్ చిస్తీ, పిసిసి ప్రధాన కార్యదర్శి పొత్నక్ ప్రమోద్ కుమార్, ఎండి.మజార్, కౌన్సిలర్స్ ఈరపాక నరసింహ, వెంకన్న నాయక్, పడిగల రేణుక ప్రదీప్ , కైరంకొండ వెంకటేష్, ఎండి సలావుద్దీన్, ఎండి అబెద్ అలి,రమేష్, కాల్య స్వాతి పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పోచంపల్లి పట్టణ కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఫ్లెక్సీ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి వైస్ ప్రెసిడెంట్ కళ్లెం రాఘవరెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు మర్రి నరసింహారెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు సామ మధుసూదన్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు కాసులు అంజయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి తోట శ్రీనివాసులు పాల్గొన్నారు.



## ఘనంగా గుంటకండ్ల సునీత జగదీష్‌రెడ్డి జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** మాజీ మంత్రి, సూర్యాపేట ఎంఎల్‌ఏ గుంటకండ్ల జగదీష్ రెడ్డి సతీమణి, ఎస్ పౌండేషన్ చైర్మన్ సునీత జన్మదిన వేడుకలను సూర్యాపేట మాజీ జడ్పిటిసి జీడి బిక్షం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జడ్పిటిసి మాట్లాడుతూ ఎస్ ఫౌండేషన్ ద్వారా అనేక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ సునీత ప్రజల మన్ననలు పొందారని అన్నారు. కలిసిన ప్రతి ఒక్కరిని అప్యాయంగా పలకరిస్తూ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు శ్రీనివాసరెడ్డి, రమణారెడ్డి, యాదగిరి, వెంకటరెడ్డి, అశోక్‌కుమార్, శంకర్‌నాయక్, వాసుదేవరెడ్డి, సుదర్శన్, ఈదుల యాదగిరి, మహేష్, చందు పాల్గొన్నారు.

## పూరిల్లు దగ్ధం - రూ.5లక్షల ఆస్తినష్టం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పూరిల్లు దగ్ధమై రూ.5లక్షల ఆస్తి నష్టం జరిగిన సంఘటన పట్టణంలోని గాంధీనగర్‌లో శుక్రవారం ఉదయం చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం గాంధీనగర్‌కు చెందిన దాసరి సతీష్, స్వప్న దంపతులు కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. రోజుమాదిరిగానే పిల్లలను బడికి పంపి పనులకు వెళ్లారు. ఇంటి నుంచి మంటలు రావడంతో విషయాన్ని స్తానికులు ఫైర్ సిబ్బందికి సమాచారం అందించడం తో సంఘటన స్థలానికి చేరుకున్న ఫైర్ అధికారులు మంటలను ఆర్పారు. ఇటీవల సమభావన సంఘం నుంచి తెచ్చిన రూ.లక్ష, టీవీ, ఫ్రిడ్జ్, కూలర్, నిత్యావసర సరుకులు, వంట సామాగ్రి పూర్తిగా దగ్ధమయ్యాయి.

**పలువురి పరామర్శ :** విషయం తెలుసుకున్న కేవీపీఎస్ నాయకులు కోడిరెక్క మల్లయ్య బాధిత కుటుంబసభ్యులను పరామర్శించి రూ.2వేల నగదు, దుప్పట్లు అందించగా తహసీల్దార్ 50కేజీల బియ్యం అందించారు. వీరితోపాటు స్థానిక కౌన్సిలర్ కొమ్ము శ్రీనివాస్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి బాధితులను పరామర్శించారు.

## వినియోగదారుల మన్ననలు పొందాలి

**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** నాణ్యమైన సేవలందించి వినియోగదారుల మన్ననలు పొందాలని, హైద్రాబాద్‌కు పోటీగా సూర్యాపేటలో మంచి ఫుడ్ అందించాలని పిసిసి సభ్యులు, పబ్లిక్‌క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో విద్యానగర్‌లో జాజు రెస్టారెంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేట పట్టణం రాష్ట్రంలోనే అందమైన పట్టణంగా ఉందన్నారు. సూర్యాపేట రోజురోజుకు అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్, రెస్టారెంట్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.





## సిగ్నల్ లైట్లు ఏర్పాటు చేయాలి

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** హుజూర్‌నగర్ పట్టణం లోని ఇందిరాచౌక్‌లో సిగ్నల్ లైట్లు ఏర్పాటు చేయాలని కోరుతూ సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి పల్లె వెంకట రెడ్డి ఆధ్వర్యంలో హుజూర్‌నగర్ సీఐ చరమందరాజుకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడ్డరోడ్ సెంటర్‌లో మిర్యాలగూడ,కోదాడ తోపాటు ఆంధ్రప్రదేశ్‌కు నిత్యం వేలాది వాహనాలు వెళుతుంటాయని సిగ్నల్స్ లేని కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. పట్టణంలోని ప్రధాన రహదారులపై నిలిపే వాహనాల క్రమబద్ధీకరణ చేయాలని కోరారు. అందుకు స్పందించిన సీఐ సిగ్నల్ లైట్లు ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు దుగ్గి బ్రహ్మం,పోసనబోయిన హుస్సేన్,శీలం శ్రీను,తుమ్మకొమ్మ హోనా,రేపాకుల మురళి,చిన్నం వీరమల్లు, ఎలుక సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్ నాశనం చేసుకోవద్దు



**ప్రజాపక్షం/తిరుమలగిరి:** విద్యార్థులు మత్తుకు బానిసై తమ భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కందుకూరి మంగమ్మ అన్నారు. శుక్రవారం నషాముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ అదేశానుసారం తిరుమలగిరి మున్సిపాలిటిలోని మోడల్ స్కూల్‌లో జరిగిన సమావేశంలో విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సంజీవ, అంగన్‌వాడీ టీచర్లు వెంకటమ్మ, ధనమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ల ముందస్తు అరెస్టు

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:** అసెంబ్లీ ముట్టడికి ఆటో డ్రైవర్లు వెళ్తారన్న సమాచారం మేరకు శుక్రవారం ఉదయం ముందస్తుగా పోలీసులు ఆటో డ్రైవర్లను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా కొండమల్లేపల్లి, దేవరకొండ ఆటో యూనియన్ ఉపాధ్యక్షుడు వస్కుల యాదయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఆటో డ్రైవర్లకు ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చి తమ కుటుంబాలను ఆదుకోవాలని అన్నారు. ఉచిత బస్సు ప్రయాణం వలన ఆటో డ్రైవర్ల జీవితాలు ఆగమ్యగోచరంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని కోరారు. అరెస్టు అయిన వారిలో ఆటో డ్రైవర్లు సుక్య, రాజు, వెంకన్న, బావు సింగ్, లాలా, హన్మంతు తదతరులు ఉన్నారు.




## అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

**ప్రజాపక్షం/ రామన్నపేట:** సీపీఐ, ఏఐఎస్ఎఫ్ నాయకుల అరెస్టులను ఖండిస్తున్నామని సీపీఐ మండల కార్యదర్శి ఉట్కూరి నరసింహా, ఏఐఎస్ఎఫ్ జిల్లా మాజీ కార్యదర్శి ఎర్ర రమేష్‌గౌడ్ అన్నారు. శుక్రవారం ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు విద్యార్థుల రియంబర్స్‌మెంట్ ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని, జాతీయ నూతన విద్యా విధానం రద్దు చేయాలని కోరుతూ అసెంబ్లీ ముట్టడికి వెళ్లనీయకుండా సీపీఐ, ఏఐఎస్ఎఫ్ నాయకులను ముందస్తుగా ఉదయం 7గంటలకు పోలీసులు అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని, రియంబర్స్‌మెంట్ నిధులు విడుదల చేసేంతవరకు పోరాటం ఆగదన్నారు.



అసెంబ్లీ సమావేశంలో బడ్జెట్ కేటాయించి విద్యార్థులకు వెంటనే ఫీజు బకాయిలను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో సీపీఐ సీనియర్ నాయకులు ఉట్కూరి భగవంతం, రచ్చ యాదగిరి, శివరాత్రి సమ్మయ్య, ఉట్కూరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలపై అవగాహన కలిగి ఉండాలి




**ప్రజాపక్షం/మునగాల:** విద్యార్థులు మాదకద్రవ్యాలపై అవగాహన కలిగి ఉండాలని, మత్తు పదార్థాలకు బానిస కాకుండా మంచి భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సరిత అన్నారు. శుక్రవారం నషాముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ అదేశానుసారం మండల పరిధిలోని బరాఖత్‌గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు మత్తు పదార్థాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. అనంతరం కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించి, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి పూజమాధురి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్స్, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## కళాకారుల ప్రతిభకు పురస్కారాలు

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** రంగస్థలం కళాకారుల సంక్షేమసంఘం కళాకారులకు ప్రతిభా పురస్కారాలను ప్రముఖ కళా సంస్థ శివాని ఆర్ట్స్ హైదరాబాద్ వారు అందించారు. శివాని ఆర్ట్స్ 15వ వార్షికోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం ఎన్‌టిఆర్ స్టేడియం నాంపల్లిలో ఈనెల 12వ తేదీ నుండి 20 వరకు పౌరాణిక నాటక పోటీలు నిర్వహించారు. మేకప్ ఆర్టిస్ట్ శావాని ఆర్ట్స్ అధ్యక్షులు పరమేష్ ఆహ్వానం మేరకు 19వ తేధీ రాత్రి హుజూర్‌నగర్ రంగస్థలం సంక్షేమసంఘం అధ్యక్షులు,సీనియర్ కళాకారులు దొంతగాని సత్యనారాయణ కళాబృందం కళాకారులు ప్రత్యేక నృత్య ప్రదర్శనలు ఇచ్చారు. దొంతగాని సత్యనారా



యణను శివాని ఆర్ట్స్ సంస్థ వారు శాలువాతో సత్కరించి జ్ఞాపికను బహూకరించారు. ఈ కార్యక్రమంలో కస్తాల వీరబాబు,భద్రాచలం,కస్తాల రామకృష్ణ,ములకలపల్లి శ్రీను,ఉండేటి కిషోర్,దొంతగాని మణిదీప్,వినోద్,గోపి,మురళీ,సుకన్య,అఖిల,శ్వేత,సుష్మ తదితరులు పాల్గొన్నారు.

## నల్ల నరేందర్ ఆమరణ నిరాహార దీక్ష భగ్నం



**ప్రజాపక్షం/యాదాద్రి :** ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజలందరికీ నాణ్యమైన ఉచిత విద్య, నాణ్యమైన ఉచిత వైద్యం, నిరుద్యోగులకు ఉపాధి, భుమిలేని నిరుపేదలకు నీటి సదుపాయం గల ఒక ఎకరం భూమి, ఇల్లు లేని వారికి 200 గజాల ఇంటి స్థలం కేటాయించాలని డిమాండ్ చూస్తూ గత నాలుగు రోజులుగా ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు నల్ల నరేందర్ ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నారు. కాగా గురువారం అర్ధరాత్రి సుమారు 1 గంటల ప్రాంతంలో ఆమరణ నిరాహార దీక్షలో ఉన్న నల్ల నరేందర్‌ను అక్రమ అరెస్టు చేసి వైద్య పరీక్షల నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ధర్మ సమాజ్ పార్టీ కార్యకర్తలను యాదగిరిగుట్ట, బీబీనగర్‌లకు తీసుకువెళ్లి అర్ధరాత్రి నిర్లక్ష్యంగా రోడ్లపై వదిలిపెట్టి వచ్చినట్లు పార్టీ కార్యకర్తలు తెలిపారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నల్ల నరేందర్ ఆమరణ నిరాహార దీక్షను శుక్రవారం ఉదయం వరకు కొనసాగించారు.

ధర్మ సమాజ్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటి ఆద్వర్యంలో నల్ల నరేందర్ మహారాజ్ నిర్వహిస్తున్న ఆమరణ నిరాహార దీక్షను అర్ధరాత్రి అక్రమంగా అరెస్టులు చేసి దీక్ష భగ్నం చేసిన పోలీసుల వైఖరిని నిరసిస్తూ ధర్మసమాజ్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సామాజికవేత్త బట్టు రాంచంద్రయ్య, బర్రె సుదర్శన్, బిసి సంఘం నాయకులు సాయిని నర్సింహ, ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు లింగస్వామి మహారాజ్, శాంతికుమార్, శివ, శ్రీకాంత్, మహేష్, కిరణ్, సాయి, గోవర్ధన్, నవీన్, సాయికిరణ్, వరుణ్ పాల్గొన్నారు.




## నత్తనడకన సాగుతున్న వలిగొండ, నాగారం మూసీవంతెన పనులు

**ప్రజాపక్షం/వలిగొండ :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో సిపిఐ మండల కార్యదర్శి పోలేపాక యాద య్య మాట్లాడుతూ వలిగొండ నాగారం మూసి వంతెన మరమ్మత్తు పనులకు గాను గత ఆరు నెలల క్రితం రూ.30,04,948 లక్షలు నిధులు మంజూరు చేయించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గుంతల మయమైన రోడ్డు ను నత్తనడకన సాగుతున్న పనులను ఆర్ అండ్ బి అధికారులు త్వరగా పూర్తిచేయాలని ప్రయాణికులు వాహనదారులు ఈ మార్గం గుండా రోజుకు వేల సంఖ్యలో వివిధ రకాల వాహనాలు, ప్రయాణికులు ప్రయాణిస్తారని మూసి వంతెన ప్రాంతానికి రాగానే ప్రమాదానికి గురవుతామేమోనని భయంతో ప్రయాణించవలసి వస్తుందని వారన్నారు. ఇప్పటికైనా మూసి వంతెనపై అసంపూర్తిగా ఉన్న పనులను వెంటనే పూర్తిచేయాలని వారు కోరారు.



## అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం

**ప్రజాపక్షం/వలిగొండ :** ఎలాంటి పిలుపులు లేకున్నా తెల్లవారుజామున ఏఐవైఎఫ్ నేతలను అరెస్టు చేయడం జరిగినది ఈ సందర్భంగా వలిగొండ మండల కేంద్రంలోని ఏఐవైఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి సుద్దాల సాయికుమార్ మాట్లాడుతూ ప్రభుత్వంతో స్నేహపూర్వకంగా ఉన్నా కూడా వామపక్ష ప్రజా సంఘాల నాయకులను అరెస్టు చేయడం ఏమిటని ఆవేదన వ్యక్తం చేశారు. ఆగత ప్రభుత్వాల మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వం అదే మాదిరిగా అక్రమ అరెస్టు చేయటం ఏమిటని ప్రశ్నించారు. ప్రశ్నించే గొంతులను అణిచివేసే ధోరణిలను అవలంబించడం మానుకోవాలని ప్రజా పాలనపై దృష్టి సారించి ప్రజా సమస్యలు తీర్చాలని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వ విద్యా సంస్థలు, ఆదర్శ పాఠశాలలలో అనేక మౌలిక వసతులు లేక విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యార్థులపై ప్రిన్సిపాల్ మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నారని అన్నారు. వెంటనే విద్యాశాఖ అధికారులు అన్ని విద్యాసంస్థలలో పర్యవేక్షించాలని అన్నారు.




## సిఎం, మంత్రుల ఫ్లెక్సీకి పాలాభిషేకం

**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** ధర్మారెడ్డి కాల్వ బునాది గాని కాలువలకు 475 కోట్లు మంజూరు చేసిన సందర్భంగా భువనగిరి మండలం అనాజిపురం గ్రామం చెరువు అలుగు వద్ద బుణాధిగాని చెరువుకు వెళ్లే కాలువ వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డికి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిక్కుల వెంకటేష్, భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ కనుకుంట్ల రేఖ బాబురావు, భువనగిరి మండలం మాజీ ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి, మాజీ ఎంపీపీ తోటకూరి వెంకటేష్, చుక్క స్వామి, కాంగ్రెస్ నాయకులు అన్ని గ్రామ శాఖ అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మంగ ప్రవీణ్, కొండల్ రెడ్డి, బొల్లేపల్లి అశోక్ పాల్గొన్నారు.



## ఫేస్ రికగ్నెషన్ సర్వే వేగవంతం

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల పేస్ రికగ్నిషన్ సర్వే మండల వ్యాప్తంగా వేగవంతం అయిందని ఎండిఓ భాస్కర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా పాలన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద లబ్ధికోసం దరఖాస్తులు పెట్టుకున్న వారి ఫేస్ రికగ్నిషన్ సర్వే ప్రస్తుతం మండలంలో అన్ని గ్రామాలలో జరుగుతుందని దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరూ సరైయిన పూర్తి వివరాలు ఇవ్వాలని వాటిని ప్రత్యేకంగా రూపొందించిన యాప్‌లో పొందుపరుస్తున్నట్లు తెలిపారు. లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరుగుతుందన్నారు.





## పట్టువస్త్రాలంకరణ


**ప్రజాపక్షం/గుండాల:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల ఎంపిటిసిల ఫోరం మాజీ అధ్యక్షులు బొంగు శ్రీశైలం బాలమణి దంపతుల కుమార్తె, కుమారుడి నూతన పట్టువస్త్రాలంకరణ వేడుకల్లో ఆలేరు మాజీ ఎంఎల్‌ఏ బూడిద బిక్షమయ్య గౌడ్ పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రామకృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఖలీల్, మాజీ సర్పంచ్ పురుగుల మల్లేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి ధన్యవాదాలు




**ప్రజాపక్షం/మోటకొండూర్:** తెలంగాణ అసెంబ్లీ లోని మీడియా పాయింట్ వద్ద డాక్టర్ కంకల ఎలేందర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఆర్ఓఆర్ 2024 భూభారతి చట్టాన్ని తీసుకురావటం హర్షనీయమని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో తీసుకువచ్చిన ధరణి చట్టంలోని లోపాలను సవరిస్తూ రైతులకు తెలంగాణ ప్రజలకు మేలు చేసే విధంగా నూతన చట్టం ఉన్నదని అలాగే ప్రభుత్వ భూముల పరిరక్షణకు ఈ చట్టం ఉపయోగపడుతుందని అసైన్డ్ భూముల సమస్యను పరిష్కరిస్తూ భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

## గుట్కాలు అమ్మితే చర్యలు



**ప్రజాపక్షం/బీబీనగర్ :** పట్టణ కేంద్రంలో పోలీసుల ఆధ్వర్యంలో పాన్ షాప్‌లో జనరల్ స్టోర్లలో గుట్కాలు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్‌హెచ్‌ఓసిఐ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో వివిధ వాహనాలను రైల్వే స్టేషన్ విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా వచ్చిన ఏఆర్ కానిస్టేబుల్ విధి నిర్వహణలో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారు 20 మంది సివిల్ ఏఆర్ కానిస్టేబుల్‌లో మహిళా కానిస్టేబుల్ పాల్గొన్నారు.

## రూ.25వేలు ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన దాసరి సతీష్,స్వప్న దంపతులకు చెందిన పూరి గుడిసె షాట్ సర్క్యూట్‌తో పూర్తిగా దగ్ధమైంది. విషయం తెలుసుకున్న సబ్‌కలెక్టర్ నారాయణ్‌అమిత్ స్పందించి మానవతా దృక్పదంతో సొంతంగా రూ.25వేల ఆర్థిక సహాయాన్ని అందచేశారు. ఆయన వెంట తహసీల్దార్ హరిబాబు ఉన్నారు.



# అయ్యప్ప స్వామి పల్లి వేట కార్యక్రమం



**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** భువనగిరిలోని శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం నందు 19వ సంవత్సర మండల పూజా కార్యక్రమాల్లో భాగంగా పల్లి వేట కార్యక్రమం పురస్కరించుకొని బ్రహ్మశ్రీ వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో ఉదయం గణపతి హోమము, కలశ పూజ, స్వామివారికి నవాభిషేకాలు, దేవత ఆహ్వానము, బలిహరణం, కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే స్వామి వారు ఊరేగింపుగా శ్రీర యాదాద్రి రైస్ ఇండస్ట్రీస్ వద్ద ఏర్పాటు చేసిన పుంగావనము లో పూ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో స్వామివారికి పవళింపు సేవా కార్యక్రమాలను అత్యంత వైభవోపేతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు దంపతులు, వ్యవస్థాపక చైర్మన్ అయితే రాములు, అధ్యక్షులు నూనె వెంకటేశ్వర్లు, సేనాధిపతిగా ఉపేందర్ గురుస్వామి, మాజీ చైర్మన్లు మంచాల ప్రభాకర్, బెల్ల వెంకటేష్, ముఖ్య సలహాదారు పసుపు నూరి నాగభూషణం, ప్రధాన కార్యదర్శి దిడ్డి సత్యం గురు స్వామి, ఆర్గనైజింగ్ కార్యదర్శి చీకటిమల్ల రాములు గురుస్వామి, తన్నీరు శ్రీను స్వామి పాల్గొన్నారు.

# ప్రశ్నించే నేతలపై కేసులు పెడుతున్నారు

**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్:** అన్ని అంశాల పై కెటిఆర్ ప్రజల తరుపున ప్రభుత్వాన్ని ప్రశ్నించడంతో సహించలేక అరెస్ట్ చేస్తాం, జైల్లో పెడతామణి బెదిరిస్తున్నారని సివిల్ సప్లై కార్పొరేషన్ మాజీ చైర్మన్ రావుల శ్రీధర్ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం పట్టణంలోని బిఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత రెండు నెలల నుంచి కేటీర్ ను ప్రతి నిత్యం టార్గెట్ చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఏడాది కాలంలో ప్రశ్నించే ప్రతి నేతపై కేసులు పెట్టి, జైల్లో వేస్తున్నారని అన్నారు. కేటీఆర్ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రిగా వేల కోట్ల పెట్టుబడులు తెచ్చి రాష్ట్రాన్ని ముందుకు నడిపించారని అంతర్జాతీయ సంస్థ ను రాష్ట్రానికి తీసుకొచ్చి నిర్వహిస్తే అక్రమాలు జరిగాయాంటూ కేసు పెట్టారని మండి పడ్డారు. ఈ



సమావేశంలో నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి కల్లు గీతా కార్మిక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ కటికం సత్తయ్య గౌడ్,నిరంజన్ వలి,మాలే శరణ్యా రెడ్డి,రెగట్టే మల్లికార్జున రెడ్డి, కొండూరి సత్యనారాయణ పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్,మండల పార్టీ అధ్యక్షులు పల్ రెడ్డి రవీందర్ రెడ్డి,దేప వెంకట్ రెడ్డి అయితగోని యాదయ్య పాల్గొన్నారు.

# కెటిఆర్‌పై చిల్లర కేసులు పెట్టడం హాస్యాస్పదం



**ప్రజాపక్షం/దేవరకొండ :** బిఆర్ఎస్ ప్రభుత్వం హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచడానికి, తెలంగాణను ప్రపంచ పటంలో పెట్టడానికి ఫార్ములాఈ రేస్ నిర్వహించడం జరిగిందని నల్గొండ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎంఎల్‌ఏ రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం దేవరకొండ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏడాదిగా కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమి లేక ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజా సమస్యలను పక్కదోవ పట్టించేందుకు కేటీఆర్ పైన చిల్లర కేసులు పెట్టడం జరిగిందని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ పరువు తీసేలా ఫార్ములాఈ వాళ్లతోనే కేసులు వేయించాయని అన్నారు. ఫార్ములా ఈ రేస్‌తో తెలంగాణ, హైదరాబాద్‌కు 700కోట్ల లాభం వచ్చిందని తెలిపారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు టివిఎన్‌రెడ్డి, ఆంజనేయులు, శ్రీనివాస్ గౌడ్, రాజు, కృష్ణ, లోహిత్‌రెడ్డి, తులసిరాం, ఉమేందర్, ఖాదర్‌బాబా, అఫోజ్, గోవర్ధన్, వెంకట్, శ్రీను తదితరులు ఉన్నారు.

## పండ్లు పంపిణీ

**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్:** మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తనయుడు కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డీ 13వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పేషెంట్లకు పండ్లు పంపిణీ చేశారు, ఈ సందర్భంగామున్సిపల్ మాజీ చైర్మన్ బొడ్డుపల్లి లక్ష్మి, మాట్లాడుతూ భగవంతుడు కోమటి రెడ్డి వెంకటరెడ్డి కి మనోధైర్యాన్ని కల్పించి ప్రతీక్ రెడ్డీ ఫౌండేషన్ ద్వారా పేద ప్రజలకు మరి ఎన్నో సేవా కార్యక్రమాలు చేసే విధంగా ఆయురారోగ్యాలు ప్రసాధించాలని ఆకాంక్షిం చారు. కౌన్సిలర్ పబ్బు సందీప్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్లి సుభాష్ యాదవ్, రేగట్టే లింగస్వామి గౌడ్, వజ్జ రమేష్, నల్గొండ అశోక్, నాగమణి రెడ్డీ, నరేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## యోగాతో ఆరోగ్యం

**ప్రజాపక్షం/చిట్యాల:** యోగా ద్వారా దీర్ఘకాలిక రోగాల నుంచి దూరం కావచ్చని సీనియర్ యోగా ఇన్స్పెక్టర్ భజరంగ్ ప్రసాద్ అన్నారు. నల్లగొండ జిల్లా చిట్యాల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రపంచ మెడిటేషన్ దినోత్సవం సందర్భంగా చిట్యాల ఆయుష్ హోమియో ఆసుపత్రి ఆధ్వర్యంలో విద్యార్థులకు యోగ పై ప్రత్యేక శిక్షణ ఇచ్చి ధ్యానం ప్రాముఖ్యతను వివరించారు.అనంతరం విద్యార్థులచే ధ్యానం చేయించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్తయ్య మాట్లాడుతూ విద్యార్థులు నిత్యం యోగా చేయడం ద్వారా ఆరోగ్యము ఆనందంగా ఉండవచ్చన్నారు. ఈ సందర్భంగా యోగా శిక్షకులు భజరంగ్ ప్రసాద్ వైష్ణవిలు ప్రదర్శించిన క్లిష్టమైన యోగ ఆసనాలు అందర్నీ ఆకట్టుకున్నాయి ఉపాధ్యాయులు, విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.



## సిపిఐ జెండా ఎగరవేయాలి

**ప్రజాపక్షం/గుండాల:** భారత కమ్యూనిస్టు పార్టీ 100వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న తరుణంలో గ్రామ గ్రామాన సిపిఐ జెండాలను ఎగరవేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కుసుమాని హరిచంద్ర పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల పరిధిలోని సుద్దాల గ్రామంలో జరిగిన గ్రామశాఖ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించిన సిపిఐ పార్టీ దేశంలో 100 సంవత్సరాల ఉద్యమ పార్టీగా ఖ్యాతిని పొందిందని అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య, సత్యనారాయణ, కృష్ణనారి, శ్రీను, స్వామి, సిమోన్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దాతల సాయం అభినందనీయం



**ప్రజాపక్షం/డిండి:** ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతలు అందిస్తున్న సాయం అభినందనీయం అని చెరుకుపల్లి జెడ్పి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి ఇస్లావత్ గోప్యనాయక్ అన్నారు. శుక్రవారం చెరుకుపల్లి హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల చదువుకు ఆటంకపరుస్తున్న కోతుల బెడద నుండి కాపాడటానికి పాఠశాల కీటికిలకు, జాలీలు ఏర్పాటు చేయించిన కొర్ర రమేష్‌నాయక్‌ను ఈ సందర్భంగా అభినందిస్తూ ఘనంగా సన్మానించారు. ఇటీవల ఎస్జిఎఫ్ స్పోర్ట్స్ పోటీల్లో జాతీయ స్థాయిలో రాణించిన 9వ తరగతి విద్యార్థిని ఇస్లావత్ మౌనికను ప్రోత్సహిస్తూ రూ. 5వేల నగదును రమేష్ అందించడం ప్రశంసనీయం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి, నర్సింహా, మంజులతారెడ్డి, మల్లేష్, శ్రీనయ్య, రాజేందర్‌రెడ్డి, పిడిలు ఇద్దయ్య, యాదయ్య, ఉపాధ్యక్షులు వేణు, సుజాత, లింగయ్య, శ్రీనివాస్, లక్ష్మీ, నాగేశ్వర్‌రావు, వాసవి, కృష్ణ, శోభన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే పరిశీలన



**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** భువనగిరి పట్టణంలోని స్థానిక 1వ వార్డు అర్బన్ కాలనీ యందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వేకు సంబంధించి చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు క్షేత్రస్థాయిలో పర్యటించి సర్వే చేయి వివరములు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భువనగిరి పట్టణ ప్రజలందరూ ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అందరూ నివాసాల వద్ద ఉండి విచారణ నిమిత్తం వచ్చు సర్వేయర్లకు పూర్తి సమాచారం అందజేసి వారికి సహకరించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్లు, ప్రజా ప్రతినిధులు, వార్డు ప్రజలు, సిబ్బంది పాల్గొన్నారు.

## సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** బునాదిగాని కాల్వ పనులకు 265 కోట్ల రూపాయల నిధులను విడుదల చేసిన గౌరవ ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డికి, నిధుల మంజూరికి కృషి చేసిన గౌరవ మంత్రులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డికి, ఉత్తం కుమార్ రెడ్డికి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చిత్ర పటాలకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఈ మండల పార్టీ అధ్యక్షులు యాసలక్ష్మారెడ్డి, మాజీఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం, మాజీ జెడ్పిటిసి నరేందర్ గుప్తా, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్ద సాని సిద్దులు గౌడ్, మాజీ మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు జన్నాయికోడే నగేష్, పట్టణ శాఖ అధ్యక్షులు పోతగాని మల్లేష్, మాజీ ఎంపీటీసీ దీగోజు నర్సింహచారి పాల్గొన్నారు.



# అమిత్‌షా బేషరుతుగా క్షమాపణలు చెప్పాలి






**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్‌ను అవమానపర్చిన కేంద్ర హోంశాఖమంత్రి అమిత్‌షాను వెంటనే భర్తరఫ్ చేయాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల జెండాలతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కారింగుల వెంకన్న, కొత్తపల్లి రేణుక, పేర్ల నాగయ్య, గొడ్డలి నర్సయ్య, ఎస్‌కె సయ్యద్, చిత్తలూరి లింగయ్య, సూరం రేణుక, మోటకట్ల జయమ్మ, పద్మ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/మోటకొండూర్:** భారతరత్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌ను కేంద్ర మంత్రి అమిత్ షా నిండు సభలో అవమానపరిచినందున వెంటనే మంత్రి పదవికి రాజీనామా చేయాలని ఆత్మకూర్ ఎం సింగిల్ విండో వైస్ చైర్మన్ గందమల్ల జహంగీర్ అన్నారు.

**ప్రజాపక్షం/ నాంపల్లి:** అంబేద్కర్ పై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా చేసిన అనుచిత వాక్యాలకు వ్యతిరేకంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షులు ఇరికి సుధాకర్ మహారాజ్ మాట్లాడుతూ బిజెపి అధికారంలో ఉన్న నాటి నుండి అంబేద్కర్ కు రాజ్యాంగానికి వ్యతిరేకంగా పలువురు ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూనే ఉన్నారని అందులో భాగంగానే కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా




వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు నరేందర్, ప్రశాంత్, శివన్, యాదగిరి, అంజి, రఘు, మహేష్, సంజీవ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్రమంత్రి అమిత్‌షా బేషరతుగా క్షమాపణ చెప్పాలని దళిత హక్కుల పోరాట సమితి నాయకులు వలపట్ల వెంకన్న అన్నారు. శుక్రవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ అంబేద్కర్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలు హేయమైనవని అన్నారు. కార్యక్రమంలో వల్లంపట్ల సుధాకర్, సుందర్, ఎల్లయ్య, జంగయ్య, రంగయ్య తదితరులు ఉన్నారు.

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** డా.బాబాసాహెబ్ అంబేద్కర్‌ను అవమానకరంగా మాట్లాడిన కేంద్రమంత్రి అమిత్‌షా వెంటనే రాజానామా చేయాలని మాల మహానాడు హుజూర్‌నగర్ నియోజకవర్గం అధ్యక్షులు దగ్గుపాటి బాబూరావు డిమాండ్ చేశారు. శుక్రవారం కేంద్ర మంత్రి అమిత్ షా డా.బిఆర్ అంబేద్కర్‌ను అవమానిస్తూ చేసిన వాఖ్యలపై హుజూర్‌నగర్‌లో నిరసన కార్యక్రమం చేపట్టారు. పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయనను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇట్టిమళ్ళ శ్రీను,బెంజిమెన్,గొట్టెముక్కుల రాములు,కామళ్ళ రాజా,బొల్లెద్దు అరుణ్,పాలడుగు రాజు,జెట్టి ప్రసాద్,మెండెం పెద్ద లక్ష్మీనర్సు,రెంటాల నరసయ్య,రాము,నర్సయ్య,స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/దేవరకొండ:** గురువారం పార్లమెంట్‌లో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా మనువాద ఆలోచనలతో అవమానకరంగా భారత రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్ అంబేద్కర్‌ను అవమానించినందుకుగాను శుక్రవారం దేవరకొండ కోర్టులో కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్ కొమ్ము రాజశేఖర్, టిపిసిసి లీగల్ సెల్ నాయకులు ఎర్ర కృష్ణ, సినియన్ న్యాయవాదులు రామాశంకర్, శ్రీనివాస్, సురేష్, రామస్వామి, రాజ్‌కుమార్, శంకర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపక్షం/వేములపల్లిః భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమాన పరిచే వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని దళిత జర్నలిస్టు ఫోరం జిల్లా అధ్యక్షులు పుట్టల నాగయ్య డిమాండ్ చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 77 ఏళ్ల స్వతంత్ర భారత దేశంలో ప్రజల కొరకు ఏర్పాటు చేయబడిన ఏకైక గ్రంథం భారత రాజ్యాంగమేనని అలాంటి భారత రాజ్యాంగాన్ని తొలగించేందుకు మనువాదులు ఆడుతున్న నాటకానికి తెరతీయకుంటే ప్రజా సంఘాల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు.







## అనిల్ కుమార్‌రెడ్డి పాలాభిషేకం

**ప్రజాపక్షం/బీబీనగర్ :** భువనగిరి నియోజకవర్గంలోని సాగునీటి కాలువల మరమ్మత్తు కోసం రూ.500 కోట్ల నిధులు కేటాయించడం పట్ల బీబీనగర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ కుమార్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం భువనగిరి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు గోలి పింగలి రెడ్డి, పొట్టోళ్ల శ్యామ్ గౌడ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన తప్పుల వల్లనే సాగునీటి కాలువలు శిథిలమయాయని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సాగునీటి కాలువలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురకండి సత్తిరెడ్డి, సింగల్ విండో వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమగోపాల్, గడ్డం బాల్‌రెడ్డి, బద్దం వాసుదేవ రెడ్డి, సోమశివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



**ప్రజాపక్షం/దేవరకొండ** : ఇందిరా ఫెలో స్ ఆధ్వర్యంలో శుక్రవారం దేవరకొండ నియోజకవర్గంలో బూత్ క్యాంప్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరా ఫెలోస్ మైనంపల్లి మాజీ ఎంపిటిసి కొర్ర గౌతమి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, కాంగ్రెస్ పార్టీ మహిళలను చైతన్య వంతులను చేయడం కోసం అనేక కార్యక్రమాలు చేస్తుందన్నారు. బూత్ క్యాంప్ సభ్యులు ఏకుల అనిత, మంజుల, నజ్మాబేగం, సరిత, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## బూత్ అధ్యక్షుల నియామకం



**ప్రజాపక్షం/వేములపల్లిః** మండలంలోని శెట్టిపాలెం గ్రామంలో బిజెపి బూత్ అధ్యక్షులను ఎన్నుకున్నారు, శుక్రవారం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో గ్రామ బూత్ అధ్యక్షులు గా కోడి రెక్క రవి, ఆలకుంట్ల మహేష్, ఈట మహేష్, పెదమాం నాగరాజ్ లను శెట్టిపాలెం బిజెపిబూత్ అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా భారతీయ జనతా యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పెదమాం భరత్ మాట్లాడుతూ గ్రామంలో బిజెపి బలోపితానికి ప్రతి ఒక్కరు కష్టపడాలని రానున్న స్థానిక ఎన్నికల్లో గ్రామంలో బిజెపి విజయం సాధిస్తుందని ప్రజా సమస్యలపై పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పార్టీ కార్యాచరణ వివరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెదమాం వెంకన్న, బిజెపి మండల కార్యదర్శి పెదమాం ప్రసాద్, మండల సీనియర్ నాయకులు లవయ్య, ఇరుగుదిండ్ల నరేష్, పెద్దమాం వెంకటేశ్వర్లు, కుంచం మహేష్, సతీష్,నాగరాజు, మధు, కళ్యాణ్, లింగయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే పరిశీలన

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** మండలంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను మండల ప్రత్యేక అధికారి జానకిరామ్, ఇంచార్జ్ ఎంపీఓ లోకేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.





## అంగడిపేటలో సెమీ క్రిస్మస్ వేడుకలు

**ప్రజాపక్షం/పెద్ద అడిశర్లపల్లిః** పాస్టర్ కాశి ప్రభు ఆధ్వర్యంలో శుక్రవారం అంగడిపేట గ్రామపంచాయతీ మైదానంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా క్రైస్తవులు భక్తి గీతాలు ఆలపించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.అనంతరం డాక్టర్ కోనేరు ప్రభు ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు క్రీస్తు చూపిన మార్గంలో పయనించాలని ప్రపంచంలోని మానవులంతా శాంతి సమాధానం తో జీవించాలని ఆకాంక్షించారు.అదేవిధంగా క్రీస్తు యొక్క దైవ సందేశాన్ని అందించారు, ఈ కార్యక్రమంలో పాస్టర్ దయాపతి,పాస్టర్ కిష్టపర్ ప్రభాకర్, పెద్దలు సాలయ్య, అచ్యుత్ శీను, పాల్గొన్నారు.

## ఎపిజివిబి నుండి తెలంగాణ గ్రామీణ బ్యాంకుగా పేరు మార్పు

**ప్రజాపక్షం/పెద్ద అడిశర్లపల్లిః** ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు ఇక నుండి తెలంగాణ గ్రామీణ బ్యాంకుగా మారనుందని రీజినల్ మేనేజర్ విజయ భాస్కర్ గౌడ్ తెలిపారు. శుక్రవారం ఏపిజివిబి అంగడిపేట శాఖ మధాపురం గ్రామంలో నిర్వహించిన ఆర్థిక అక్షరాస్యత సదస్సు కు హాజరైన ఆయన ఖాతా దారులను ఉద్దేశించి ప్రసంగించారు.రాష్ట్ర వ్యాప్తంగా ఏపిజివిబి 2025 జనవరి 1 నుండి తెలంగాణా గ్రామీణ బ్యాంకు గా మారుతుందని ,ఈ ప్రక్రియ లో భాగంగా ఈనెల 28 నుండి 31 వరకు తాత్కాలికంగా అంతరాయం కలుగుతుందని తిరిగి మరల జనవరి 1 వ తేది నుండి యధావిధి గా బ్యాంకు సేవలు కొనసాగుతాయని తెలిపారు. అనంతరం ఖాతాదారులకు ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కల్పించారు. సైబర్ నేరగాళ్లు తో అప్రమత్తం గా ఉండాలన్నారు. సైబర్ బారిన పడిన వాళ్ళు గంట లోపు టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి ఫిర్యాదు చేయాలని సూచించారు. అలాగే ఈ కార్యక్రమంలో మాధపురం గ్రామనికి చెందిన రామవత్ శ్రీధర్,మిర్యాలగూడ నుంచి మధాపురం వచ్చే మార్గమధ్యలో ఆక్సిడెంట్ కావడంతో రమవత్ శ్రీధర్ అక్కడికక్కడే మరణించడం జరిగింది. అంగడిపేట బ్రాంచ్ లో లో ఎస్‌బిఐ జనరల్ ఆక్సిడెంటల్ ఇన్సూరెన్స్ సంవత్సరానికి రూ.1000లు చేయటం వలన మరణించిన ఖాతా దారుని నామిని రామావత్ సరీత కు బ్యాంక్ వారు ఇరువై లక్షల చెక్ ను జిల్లా రీజనల్ మేనేజర్ చేతుల మీదుగా అందిచారు. ఈ కార్యక్రమంలో ఆంగడిపేట బ్రాంచ్ మేనేజర్ షేక్ షమీమ్ భాష, రాజశేఖర్ రెడ్డి,జగదీష్ కుమార్,ఫీల్డ్ ఆఫీసర్ ఆనంద్, కృష్ణయ్య, బ్యాంకు మిత్రలు మల్లికార్జున్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

